# న్యాయవాద రక్షణ చట్టం

### -అమలు చేయాలని రిలే నిరాహార దీక్ష



**టీమీడియా,సెప్టెంబర్ 23,ఇల్లెందు:** న్యాయవాద రక్షణ చట్టం అమలుకై ఇల్లెందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇల్లెందు కోర్టు ఆవరణంలో మంగళవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఇటీవల కాలంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో న్యాయవాదులపై దాడులు పరిపాటిగా మారాయన్నారు. అనునిత్యం కక్షిదారుల కోసం వివిధ వర్గాల ప్రజల కోసం పాటుపడే న్యాయవాదులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో న్యాయవాద రక్షణ చట్టాన్ని తక్షణమే అమల్లోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ పిలుపు మేరకు ఇల్లెందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

మిగతా 3లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 37
సంచిక : 38
పేజీలు : 3

బుధవారం, సెప్టెంబర్ 24, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in


ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాల ముఠా అరెస్ట్

**టి మీడియా,సెప్టెంబర్ 23,ఖమ్మం:** నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలను తయారు చేస్తూ పలువురిని మోసం చేస్తున్న ముఠాను ఖమ్మం జిల్లా పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అరెస్టయిన ఐదుగురి ముఠాలో కూసుమంచి మండలం జక్కేపల్లికి చెందిన కొత్త జీవన్ రెడ్డి (53), గార్ల బయ్యారానికి చెందిన కొండూరి కార్తీక్ (36), పాల్వంచకు చెందిన పారిపత్తి సాయికుశాల్ (28), కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లికి చెందిన జక్కపల్లి వరప్రసాద్ (39), భద్రాచలం సమీపంలోని సారపాకకు చెందిన

మిగతా 3లో



# సమగ్ర విద్య అందించడమే లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీమీడియా,సెప్టెంబర్ 23, ఖమ్మం:** పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించి ఎఫ్.ఎల్.ఎన్., ఆధార్, అపార్ అప్డేషన్, ఎఫ్.ఆర్.ఎస్., భవిత సెంటర్, మధ్యాహ్న భోజనం, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. ఎఫ్.ఆర్.ఎస్. అమలులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. మన జిల్లాలో 90 శాతం ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు జరిగేలా కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్. అమలులో జాబితాలో క్రింది నుంచి ఉన్న పది కాంప్లెక్స్ సి.ఆర్.పి. లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు పరిశీలించాలని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సమగ్రమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ డిసెంబర్ చివరి నాటికి ఖమ్మం జిల్లా విద్యార్థుల ఎఫ్.ఎల్.ఎన్. మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి అధికారి ముందస్తు షెడ్యూల్ నిర్దేశించుకొని ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలలో జాబితాలో క్రింద నుంచి ఉన్న ఐదు మండలాలు వచ్చే సమావేశం నాటికి ఇంప్రూవ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో 28 అంగన్వాడీ కేంద్రాలను ప్రి ప్రైమరీ విద్య వ్యవస్థ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని, దసరా సెలవులో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేసిన తర్వాత పండుగ వాతావరణంలో ప్రీ ప్రైమరీ విద్యాసంస్థలను ప్రారంభోత్సవం చేయాలని అన్నారు.ప్రాథమిక పాఠశాలల్లో నియమించే ఆయాల ఎంపిక పారదర్శకంగా జరగాలని అన్నారు. వర్క్ అడ్జెస్ట్ మెంట్ ప్రకారం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులు సంబంధిత పాఠశాలలో తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తుకు గురైన కంప్యూటర్ లను బాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.పీఎం పోషన్ మధ్యాహ్న భోజనం పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు.జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్న భోజనం పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 4 హౌస్ గా విభజించి వారి మధ్య క్రీడల్లో మంచి ఆరోగ్యకరమైన పోటీ ఉండేలా చూడాలని అన్నారు.



పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ వివరాలు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి నాటికి వంద శాతం డైట్ భవనం నిర్మాణ పూర్తి చేయాలని అన్నారు. 20 భవిత సెంటర్ లలో చేపట్టిన మరమ్మత్తు పనులు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని, ఈ పనులను మండల విద్యాశాఖ అధికారులు దగ్గర ఉండి పనులు చేయించాలని అన్నారు.దసరా సెలవుల తర్వాత 30 రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలని, 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ స్కిల్ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, మండల నోడల్ అధికారులు, సి.ఆర్.పి.లు, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న అదనపు కలెక్టర్ ,శిక్షణ కలెక్టర్

**టీమీడియా,సెప్టెంబర్ 23, పాల్వంచ** :దసరా సంబరాల్లో భాగంగా మూడవ రోజు జరుపుకునే ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ హాజరై, మహిళా ఉద్యోగులతో కలిసి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పూజలో పాల్గొని ఆడి, పాడారు. సంప్రదాయం ప్రకారం చామంతి, మందార, సీతమ్మజడ, రామబాణం వంటి పూలతో మూడంతరాలలో బతుకమ్మను నిర్మించి, తామర పాత్రల్లో కళాత్మకంగా అలంకరించడం జరిగింది.మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పూలతో బతుకమ్మను అందంగా అలంకరించడమే కాకుండా భక్తి భావంతో నృత్యాలు, ఆడిపాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేశారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో కార్యక్రమం మరింత రసవత్తరంగా సాగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వల్ల సాంఘిక ఐక్యత బలపడుతుందని పేర్కొన్నారు. అలాగే ముద్దపప్పు బతుకమ్మ సమర్పణ ఆరోగ్యం, ఐశ్వర్యం, కుటుంబ శ్రేయస్సుకు దోహదం చేస్తుందనే విశ్వాసాన్ని అన్నారు.శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూలి , ఇటువంటి పండుగలు ఉద్యోగుల మధ్య సఖ్యత, సామరస్య వాతావరణాన్ని పెంచుతాయని, కార్యాలయ వాతావరణంలో ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు.ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీనా, వైద్య శాఖ సిబ్బంది, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## పోలీసు లడాఖ్ మారథాన్
# విజయవంతం

### -5 గంటల 36 నిమిషాల్లో పూర్తి

**టీమీడియా,సెప్టెంబర్ 23, ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగం ఖమ్మానికి చెందిన పిల్లి రాజు సెప్టెంబర్ 14న నిర్వహించిన లడాఖ్ మారథాన్‌ను 5 గంటల 36 నిమిషాలలో విజయవంతంగా పూర్తి చేశారు. ఇది ఆయన జీవితంలో గర్వకారణమైన ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో జరిగే ఈ మారథాన్ సముద్ర మట్టానికి 11,500 అడుగుల నుండి 17,618 అడుగుల ఎత్తులో నిర్వహించబడిందన్నారు. లడాఖ్‌లో ఆక్సిజన్ స్థాయి 50శాతం మాత్రమే ఉండటంతో, ఇక్కడ పరిగెత్తడం అత్యంత కఠినమైన సాధనతోనే సాధ్యమని అన్నారు. 2010లో లడాఖ్‌లో సంభవించిన భయంకరమైన వరదల అనంతరం యువతను ప్రోత్సహించేందుకు ఈ మారథాన్ ప్రారంభమైందని తెలిపారు. అనంతరం ఇది అంతర్జాతీయ మారథాన్ %ఁ% డిస్టెన్స్ రేసెస్ సంఘం (ఏఐఎంఎస్) గుర్తింపు పొందిన భారతదేశంలోని ఐదవ మారథాన్‌గా నిలిచిందని

మిగతా 3లో







## సరిపడా యూరియా వెంటనే సరఫరా చేయాలి

**-అన్నవరపు సత్యనారాయణ**

**టీమీడియా,సెప్టెంబర్ 23,లక్ష్మీదేవిపల్లి :** రైతులందరికీ సరిపడా యూరియా వెంటనే సరఫరా చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని స్థానిక మార్కెటియార్డులో యూరియా సరఫరా కేంద్రాన్ని పరిశీలించారు. యూరియా కొరతను నిరసిస్తూ జాతీయ రహదారిపై సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సీజన్ లో యూరియా అందించకపోవడం వల్ల ఆరుకాలం కష్టపడ్డ పంట చేతికి అందక నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. యూరియాను దిగుమతి చేసుకొని రైతులందరికీ సరిపడ యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వాంకుడోత్ కోబల్, రైతులు భూక్యా బాలకిషన్, అజ్మీర కుమార్, నరేష్, రమేష్, పుల్సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## నల్ల బ్యాడ్జీలతో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

**టీమీడియా,సెప్టెంబర్ 23,కొత్తగూడెం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల వాటా విషయంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు, నల్లజెండాలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్.సంజీవులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సింగరేణి సంస్థకు వచ్చిన రూ.6,094 కోట్ల లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ కూడా ఉందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి కార్మికులతో సమానంగా పనులు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ.5,500 మాత్రమే ప్రకటించడం అంటే కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేయడమే అని విమర్శించారు.సింగరేణిలో గుర్తింపు సంఘం ప్రాతినిధ్యం సంఘం కాంటాక్ట్ కార్మికులకు ఏమాత్రం లాభాల వాటా పెంచడానికి ప్రయత్నం చేయలేదని, ఏదైనా చేస్తే తామే చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల దగ్గర మీటింగ్‌లు పెట్టే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం రూ.10 వేలు ఎందుకు ఇప్పించలేకపోయారో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు రూ.20 వేలు లాభాల వాటా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు కరుణ, సంధ్య, లక్ష్మి నరసింహ, రామకృష్ణ, పాషా, కృష్ణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి దేవాలయంలో హనుమాన్ చాలీసా

**టీమీడియా, సెప్టెంబర్ 23, ఖమ్మం :**
ఖమ్మం నగరంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నవరాత్రుల సందర్భంగా హనుమాన్ చాలీసా నిర్వహించారు. అమ్మవారి మాలధారణ సభ్యురాలు పోలిశెట్టి పద్మావతి గురుమాత ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ చాలీసాలో 300మంది స్వాములు మాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక భజనలు, పూజలు చేశారు.



# యస్.బి.ఐ.టి. లో ముగిసిన సర్వీస్ నౌ వర్క్ షాప్



**టి మీడియా,సెప్టెంబర్ 23,ఖమ్మం బ్యూరో:**
ప్రముఖ బహుళజాతి సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ సర్టిఫికేషన్ 5 రోజుల శిక్షణా తరగతులు మంగళవారం తో ముగిసాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. పారిశ్రామిక అనుభవం కలిగిన నిపుణులు ఎం. నోవా పర్యవేక్షణలో గత ఐదు రోజులుగా నిర్వహించబడిన సర్వీస్ నౌ వర్క్ షాప్ విద్యార్థులకు సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్,అప్లికేషన్ డెవలప్మెంట్లపై తమ నైపుణ్యాలను పెంచుకోవటానికి ఎంతో ఉపయోగపడిందని ముగింపు కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.తమ కళాశాలలో ఎంపిక చేయబడిన చివరి సంవత్సర కంప్యూటర్ సైన్స్ విద్యార్థులనుద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సర్టిఫైడ్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్, సర్టిఫైడ్ అప్లికేషన్ డెవలపర్ వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. అమెరికా కేంద్రంగానిర్వహించబడుతున్న సర్వీస్ నౌ సర్టిఫికేషన్ ద్వారా వివిధ బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు పొందగలరని, విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. లాజిక్ వైల్ సంస్థ వారి సహకారంతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. వాల్ మార్ట్, అమెజాన్ తో పాటు వివిధ ఫార్చ్యున్ 500 కంపెనీలు క్లైంట్ గా కలిగిన సర్వీస్ నౌ, తమ కళాశాలను గుర్తించి, తమ విద్యార్థులకు సర్టిఫికేషన్ కు అవకాశం కల్పించిందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా సర్టిఫికేట్ సాధించిన విద్యార్థులకు బహుళజాతి కంపెనీలైన హెచ్.సి.ఎల్., టి.సి.ఎస్. వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందుతారని తెలిపారు. తదనంతర కార్యక్రమంలో ట్రైనర్ ఎం. నోవా ను అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ ఎం. నోవా, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ డా? జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**-సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు**

**రూరల్ సీఐ మధు**

**టీమీడియా,సెప్టెంబర్ 23, మధిర :** నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం, మధిర రూరల్, బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో వైరా నది నుండి కట్టలేరు నుండి ఇతర నదుల నుండి ఇసుకను అక్రమ రవాణా చేపడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేయటం జరుగుతుందని లిమధిర రూరల్ సీఐ డి.మధుపేర్కొన్నారు. మంగళవారం స్థానిక రూరల్ సిఐ కార్యాలయంలో విలేకర్ల చిట్ చాట్ లో వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మధిర రూరల్ సర్కిల్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆ రూరల్ పరిధిలోని చిలుకూరు సాయి పురం మాటూరు రామన్నపాలెం ప్రాంతాలలో ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందని సిఐ మధు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు యధాతధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక వారి వారి ప్రాంతాల్లోని వారికి అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అక్రమ ఇసుక రవాణా నియంతరంలో ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.

## పురుగుమందు త్రాగిన వ్యక్తి మృతి

**టీ మీడియా, సెప్టెంబర్ 23, సింగరేణి (కారేపల్లి) :**
ఆర్ధిక ఇబ్బందులతో వ్యక్తి పురుగుమందు సేవించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతిని కుటుంబ సభ్యులు, పోలీసుల కధనం ప్రకారం... కారేపల్లి మండలం మంగళితండాకు చెందిన దారావత్ పంతులు(52) వ్యవసాయ పెట్టుబడులు, ఇతర అవసరాలకు డబ్బులు లేక అవస్థలు పడుతున్నాడు. దీనికి తోడు అప్పులు కూడా ఉన్నాయి. దీంతో మనోస్థైర్యం కోల్పోయిన పంతులు సోమవారం పురుగు మందు త్రాగడు అతనిని ఖమ్మం అసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతునికి భార్య హంసాలి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య పిర్యాదు మేరకు కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ర్యాబిస్ వ్యాధితో యువకుడు మృతి

**టి మీడియా, సెప్టెంబర్ 23, పినపాక ప్రతినిధి**
పినపాక మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం గ్రామ పంచాయితీలో రైతు వేదిక కాలనీకి(బుడ్డోడుగూడెం) చెందిన ముత్తెబోయిన సందీప్ (24) ర్యాబిస్ వ్యాధితో భాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. సందీప్ ను తన పెంపుడు కుక్క గోళ్ళతో గీరగా, యాంటీ ర్యాబిస్ ఇంజక్షన్లు వేయించుకోక పోవడంతో ర్యాబిస్ వ్యాధి సోకింది. మృతుడుది నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు కుటుంబసభ్యలకు అందజేశారు. ఆర్థిక సాయం అందించిన వారిలో పోలిశెట్టి సత్తిబాబు, బూర రమేష్, ముక్కు నాసర్‌రెడ్డి ఉన్నారు.



## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.

**టీ మీడియా ,సెప్టెంబర్ 23, కొణిజర్ల :** నాగార్జున సాగర్ ప్రధాన కాలవలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. కొణిజర్ల ఎస్సె సూరజ్ తెలిపిన ప్రకారం మండల పరిధిలోని తనికెళ్ల కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం నీటి ప్రవాహానికి మంగళవారం కొట్టుకొచ్చింది. తనికెళ్ళ గ్రామ పరిపాలన అధికారి పోలీసులకు సమాచారం అందించటంతో. పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతునికి సుమారు 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉంటుందని మృతుడు నలుపురంగు నెక్ టీ షర్టు నలుపు రంగు లోదుస్తులు ధరించి ఉన్నట్లు వివరించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.వివరాల కోసం 8712659150 నెంబరును సంప్రదించాలని సూచించారు.





## ధర్మ యుద్ధం గోడ పోస్టర్లు ఆవిష్కరణ

**-ఆదివాసి జేఏసీ నాయకులు**

**టి మీడియా, సెప్టెంబర్ 23, పినపాక ప్రతినిధి**
లంబాడీలపై సమరభేరి మోగించేందుకు ఈనెల 28వ తేదీన భద్రాచలంలో ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ధర్మ యుద్ధం సంకల్ప సభ గోడ పోస్టర్లను మంగళవారం అశ్వాపురం మండల పరిధిలోని గొందిగూడెంలో ఆదివాసి జేఏసీ సంఘం నాయకులు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఆదివాసి గ్రామ గ్రామం నుండి ప్రతి ఒక్క గిరిజనుడు భద్రాచలం లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జెఎసి నాయకులు సాయం సర్వేశ్వరరావు, కాటపోయిన కొండయ్య, గొల్లగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పోడియం అనిల్ కుమార్,ఇర్పా వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి సేవా కేంద్రాలు ప్రారంభం

**టీ మీడియా, సెప్టెంబర్ 23,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి మండలం మాధారం, ఉసిరికాయలపల్లి, పేరుపల్లి గ్రామ పంచాయతీలలో ఆది కర్మయోగి సేవ కేంద్రాలను ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామస్తులను ఉద్దేశించి డీడీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆది కర్మయోగి పథకం 10.5 కోట్ల మంది గిరిజన ప్రజలను లక్ష్యంగా చేసుకుని, 20 లక్షల మంది శిక్షణ పొందిన కార్యకర్తల ద్వారా గిరిజన ప్రాంతాల వేగంగా అభివఅద్ధికి ఉద్దేశించిందన్నారు. గ్రామీణ స్థాయిలో సేవలను మెరుగుపరచడం, గిరిజన సంస్కృతి ని సంరక్షించడం, స్థానిక ప్రజలు పాల్గనడాన్ని ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య లక్ష్యాలన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో వికేంద్రీకఅత గిరిజన నాయకత్వం, పాలనను ప్రోత్సహిస్తుందన్నారు. గిరిజన సమాజాలను సాధికారపరచడం, స్థానిక నాయకత్వ అవకాశాలను సృష్టించటం, సంక్షేమ పథకాల అమలును మెరుగుపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఏసిఎంఓ ఎల్.రాములు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాలతి, పంచాయతీ కార్యదర్శులు నిరంజన్, విజయ్, సురేష్, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ పాషా, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, గ్రామ సమాఖ్య సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-కోలా దర్గయ్య**

**టీ మీడియా సెప్టెంబర్ 23 కామేపల్లి:**

ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఈ నెల 25, 26వ తేదీలలో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో జరుగుతున్నాయి. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. కరపత్రాలు ఆవిష్కరణ చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కోలా దర్గయ్య, షేక్ జానీ, మట్టపల్లి గోపి, కోటేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు లడాఖ్ మారథాన్

ఈ రేస్ తన కఠిన శ్రమకు ప్రతిఫలమని, దీన్ని పూర్తి చేయడం ద్వారా వచ్చే ఏడాది ఖర్దుంగ్–లా ఛాలెంజ్‌లో పాల్గొనే అర్హత సంపాదించినట్టు చెప్పారు. ముఖ్యంగా సిల్క్ రూట్ అల్ట్రా మార్గం, 17,618 అడుగుల ఎత్తులో సాగడం వల్ల ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మారథాన్‌గా గుర్తింపు పొందిందన్నారు. ఈ ఎత్తుకు శరీరాన్ని అలవాటు చేయడం నిజంగా పెద్ద సవాలే అని, ఫినిష్ లైన్ చేరువలో ఉన్నప్పుడు తన భార్య శుభరాణి, కూతురు సారా మహాజన్ జ్ఞాపకం వచ్చి కళ్లలో ఆనందభాష్పాలు వచ్చాయన్నారు. ఈ రేస్‌ను భారత సైన్యం, ఐటీబీపీ అద్భుతంగా నిర్వహించగా, లడాఖ్ స్థానికులు తమ సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని తమకు ఉత్సాహాన్ని అందించారన్నారు. లేహ్ గ్రామాల మధ్య, సింధు నది తీరంలో, హిమాలయాల ఒడిలో పరుగెత్తడం తనకు జీవితాంతం మరచిపోలేని అనుభూతిని ఇచ్చిందని, తన మెడలో ధరించిన పతకం తన విజయానికే కాదు, తనకు అందిన సహకారం, మద్దతుకూ సంకేతమని అన్నారు. ఈ ప్రయాణంలో నన్ను ప్రోత్సహించిన ఐజీపీ స్పోర్ట్స్ తెలంగాణ రమేష్ ఐపీఎస్,ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ ఐపీఎస్, డీసీపీ కుమారస్వామి, ఆర్ఐ కామరాజు, ఎంటీఓ శ్రీశైలంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ పోలీస్ అధికారి అనే గర్వంతో, తాను ఎక్కడ మారథాన్ పరిగెత్తినా, తన వెంట తెలంగాణ పోలీస్ జెండా ఎగురుతూనే ఉంటుందని అన్నారు.

## నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాల ముఠా అరెస్టు

నందమూరి లక్ష్మణ్ రావు (43)లు ఉన్నట్లు కూసుమంచి పోలీసులు ప్రకటించారు. నిందితుల నుంచి రెండు కార్లను, పది నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లికి చెందిన కొందరు రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని, నకిలీ పట్టాదార్ పాస్ బుక్కులు తయారు చేసి ఇచ్చారని కూసుమంచి పోలీసులు తెలిపారు. జక్కేపల్లి గ్రామానికి చెందిన కళ్లెం అంజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేసినట్లు చెప్పారు. నిందితులను గంగాబండ తండా ఫ్లైఓవర్ దగ్గర మంగళవారం తెల్లవారుజామున అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు కూసుమంచి ఎస్ఐ నాగరాజు వివరించారు.

## న్యాయవాద రక్షణ చట్టం

ముమ్మందు న్యాయవాదులపై దాడులకు పాల్పడితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాద రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సీనియర్ న్యాయవాదులు ఎస్.వెంకటేశ్వర్లు ఎన్.మల్లికార్జునరావు, పి.బాలకృష్ణ , ఎస్.వెంకట నరసయ్య, పి.వెంకట నరసయ్య, మామిడి సత్య ప్రకాష్, పైల జయప్రకాష్, పి.అనిల్ కుమార్, సిహెచ్ నవీన్ కుమార్, పి.ధనుంజయ్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్.రంగనాథ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, జాఫర్ హుస్సేన్, లలిత కుమార్ పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**టీ మీడియా ,సెప్టెంబర్ 23, కామేపల్లి:**
సంస్కృతి,సాంప్రదాయాలను ప్రతిబింబించేలా పూలను పూజించి దేవతలుగా చూసుకునే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ కామేపల్లి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఎన్.చందన,డాక్టర్ జి.శిరీష పేర్కొన్నారు.బతుకమ్మ వేడుకలలో మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ వేడుకలును మంగళవారం కామేపల్లి వైద్యశాలలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా బతుకమ్మ వేడుకలను ఆటా పాటలతో నిర్వహించారు. పండుగ ప్రత్యేకం.. పల్లెల్లో బొమ్మల కొలువు సాంప్రదాయాలకు నెలవుసంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మతెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మలు అలంకరణ, పాటలు,నృత్యాలతో వేడుకలును ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.చందన,డాక్టర్ జి.శిరీష మాట్లాడుతూ..మన పండుగ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక ఆడపడుచుల ఔన్నత్యానికి సూచకని తెలిపారు.తొమ్మిది రోజులు పాటు ఆడ బిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలును పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అని అన్నారు.ఎక్కడైనా "దేవతలను" పూలతో పూజిస్తారు కానీ పూలనే "దేవతలుగా" పూజించే సాంప్రదాయానికి నిదర్శనం బతుకమ్మ పండుగ అన్నారు.ఈ పండుగను ప్రజలందరూ సుఖ, సంతోషాల తోజరుపుకోవాలని, కామేపల్లి మండల ప్రజలందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలలో పల్లె దవాఖాన డాక్టర్ సౌజన్య,డాక్టర్ జి.తనూష,డాక్టర్ పూజ,ఎం ఎల్ హెచ్ పిలు నాగమణి,సుకన్య, శివాని,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## జాతీయ ఆయుర్వేద దినోత్సవం.

**టీ మీడియా ,సెప్టెంబర్ 23, కొణిజర్ల:**
కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆయుర్వేదిక దినోత్సవం గా నేపథ్యంలో మంగళవారం కొణిజర్ల ఆయుర్వేద హస్పటల్ లోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ నందు ఘనంగా ఆయుర్వేద దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా ఇన్స్ట్రక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయుర్వేదం కొన్ని వేల సంవత్సరాల నుండి అన్ని రకాల వ్యాధులకు సర్వరోగ నివారిణి గా మన నిత్య జీవితంలో వాడుతూ ఉన్నాం. పసుపుని యాంటీబయటిక ఉప్పు వేప తులసి లాంటి అనేక ఔషధ గుణాలున్న మన నిత్యజీవితంలో వాడుతూ ఉన్నాం అని . కావున కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఆయుర్వేదిక్ దినోత్సవం మరింతగా ప్రజలు ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అనేక మార్పులు తీసుకువస్తుందని తెలిపారు. ప్రతి వంటిల్లు కూడా ఒక ఆయుర్వేదిక వైద్యశాలగా పేరుగాంచిన సనాతన భారతదేశం. ప్రస్తుతం కుటుంబ వ్యవస్థలో మనం జీవించి మారుతున్న తరుణంలో మనం ఆయుర్వేదాన్ని నిర్లక్ష్యం చేసాము అని. కానీ కరోనా తర్వాత మరల ఆయుర్వేద యొక్క పునరువైభవం భారతదేశంలో వ్యాపించింది అని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ శారదగారు,సిహెచ్ఓ దుర్గా మల్లీశ్వరిగారు. ఆయుర్వేదిక్ డాక్టర్ శ్రీలేఖ,స్టాఫ్ నర్స్ రజిని,ఫార్మసిస్టు కల్పన, యోగా ఇన్స్ట్రక్టర్ సంధ్యారాణి నాగేశ్వరరావు మరియు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల సందడి

**టి మీడియా, సెప్టెంబర్ 23,పినపాక ప్రతినిధి:**
మండలంలోని పలు గ్రామాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందడి కొనసాగుతుంది. రామచంద్రాపురం, మొండికుంట రాజీవ్ స్ట్రీట్, జగ్గారం,మిట్టగూడెం,గొల్లగూడెం గ్రామాలలో దేవి శరన్నవరాత్రులు నిర్వహణ కోసం అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు . నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆయా గ్రామాలకు చెందిన భక్తులు గాయత్రీ దేవి రూపంలో ఉన్న అమ్మవారి సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవి శరన్నవరాత్రులు జరుగుతున్న గ్రామాల్లో సందడి నెలకొంది . సాయంకాల సమయంలో భక్తి భావం ఉట్టిపడే అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాలను తిలకించేందుకు ఆయా గ్రామాలకు చెందిన మహిళలు, పిల్లలు, పెద్ద ఎత్తున హాజరవుతున్నారు.





## ఎత్తిపోతల పథకాన్ని పునరుద్దరించాలి

**-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**

**టి మీడియా,సెప్టెంబర్ 23,బోనకల్ :**
కలకోట ఎస్సి నీటి ఎత్తిపోతల పథకాన్ని పునరుద్దరించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు స్థానిక రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కలకోట గ్రామపంచాయతీలో హై స్కూల్ దగ్గరలో రాళ్లవాగు ఒడ్డున రైతులు కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ నీటి ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా ఉందని అన్నారు. పంటలకు నీరందక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద సుమారు 600 ఎకరాలు విస్తీర్ణం సాగులో ఉందని, సన్నా చిన్నకారు రైతులు కావడంవల్ల పంపుసెట్ల ద్వారా నీళ్లు పెట్టుకోవడానికి ఖర్చు ఎక్కువ అవుతుందని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం పైపులును తక్కువ లోతులో వేయడం ద్వారా భూగర్భంలో పైపులు పాడైపోయి నీరు ఎక్కడకక్కడకే పంట పొలాల మీదకు వస్తున్నడంతో కొన్ని పంటలు నీటి ఉలక బారిన పడి, దిగుబడి తగ్గిన సందర్భాలు అనేక ఉన్నాయన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి పైపులు పాడైపోవడం వల్ల నీటి సరఫరా జరుగక చేతికొచ్చిన పంట నోటికాడికి అందడం లేదని అన్నారు. గతంలో అనేక పర్యాయములు అధికారులకు వినతి పత్రములు ఇచ్చినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదని స్థానిక ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సముచిత స్థానాన్ని ఇచ్చి అన్ని రంగాల్లో ఆదుకుంటున్నట్లుగా స్థానిక రైతాంగ సమస్యను గుర్తించి లిఫ్ట్ ఇరిగేషన్ పైపులైను పునరుద్దించాలని, పాడైపోయిన మిషనరీ ను తనిఖీ చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాస్ రావు, మత్స్య శాఖ చైర్మన్ బలుగూరి అచ్చయ్య, సిపిఐ నాయకులు మాతంగి జనార్దన్ రావు బల్గోరి రాకేష్, స్థానిక రైతులు ఆనందరావు(బుజ్జి), , తోటపల్లి దావీదు, కుడుపుగంటి గోపి, గద్దల శేషరావు, బెంజి, సుధాకర్ రావు పలువురు రైతులు కోరుతున్నారు.

## భూపాలపట్నంలో పోషణ మాసం

**టి మీడియా, సెప్టెంబర్ 23, పినపాక ప్రతినిధి:**
పినపాక మండలంలోని భూపాలపట్నం అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ మాసం సందర్భంగా పోషకాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం వేడుకలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ జయలక్ష్మి తెలిపారు. అవగాహన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లతో కలిసి సిడిపిఓ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సిడిపిఓ జయలక్ష్మి పోషకాహార భద్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలని, బాల్య దశ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. శిశు పోషణకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్ వై జర్ పద్మ, పోషణ అభియాన్స్ నాగేశ్వరరావు, స్థానిక అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

